**Series : EFGH/S**

**Set – 4**

| Q.P. Code | 57/S |
|---|---|

**Roll No.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

# తెలుగు - తెలంగాణ

# TELUGU - TELANGANA

*సమయం : **3** గంటలు* *మొత్తం మార్కులు : **80***

*Time allowed : **3** hours* *Maximum Marks : **80***

- ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **19** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన ప్రశ్న పత్రం కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **18** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుససంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని ఇవ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.
- Please check that this question paper contains **19** printed pages.
- Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **18** questions.
- **Please write down the Serial Number of the question in the answer-book at the given place before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

#

## General Instructions :

*(i)* *Question paper is divided in 4 Sections.*

*(ii)* *It has 18 questions.*

*(iii)* *Section A has 1 queston from 1 to 1.*

*(iv)* *Section B has 2 questions from 2 to 3.*

*(v)* *Section C has 9 questions from 4 to 12.*

*(vi)* *Section D has 6 questions from 13 to 18.*

*(vii)* *Attempt questions as per specific instructions.*

*(viii)* *Write Question No. in answer book before attempting it.*

## సాధారణ సూచనలు :

*(i)* ప్రశ్నపత్రంలో 4 విభాగాలున్నాయి.

*(ii)* ఇందులో 18 ప్రశ్నలున్నాయి.

*(iii)* విభాగం ఎ లో 1 నుండి 1 వరకు మొత్తం 1 ప్రశ్నవుంది.

*(iv)* విభాగం బి లో 2 నుండి 3 వరకు మొత్తం 2 ప్రశ్నలున్నాయి.

*(v)* విభాగం సి లో 4 నుండి 12 వరకు మొత్తం 9 ప్రశ్నలున్నాయి.

*(vi)* విభాగం డి లో 13 నుండి 18 వరకు మొత్తం 6 ప్రశ్నలున్నాయి.

*(vii)* ప్రశ్నలను నిర్దేశిత సూచనలను అనుసరించి రాయండి.

*(viii)* జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.

## విభాగం ఎ (Section A) – 10 మార్కులు

1. (A) కింది గద్యాంశాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి : *5×2=10*

కళ అనగా సౌందర్యం, మనస్సుకు ఆనందాన్ని కలిగించు ధర్మమే సౌందర్యం. సౌందర్యంగల వస్తువుకూడ కళఅనబడును. భారతీయులు అరవై నాలుగు కళలను పరిగణించి ఉన్నారు. వాటికి చతుష్షష్టి కళలు అని పేరు. వాటిలో వంట, వడ్రంగం, మాలాకరణం, చదరంగం, రంగవల్లులు తీర్చుట మొదలైనవి కలవు. ఇవన్ని మనస్సుకు అంతో యింతో ఆనందం కలిగించేవే.

సృష్టిలో ఉన్న సుందర వస్తువులతో తృప్తిపడక మానవుడు తాను నిర్మించుకొను వస్తువులందుకూడ సౌందర్యాన్ని ప్రకాశింపచేయ యత్నిస్తున్నాడు. అటువంటి వస్తువులు నిత్యకృత్యాలకు ఉపయోగపడుటకు కాక ఆనందాన్ని కూడ కలిగించును. వీటిలో నేత, అద్దకం, కమ్మరం, కుమ్మరం, వడ్రంగం మొదలైనవి చేరును. వీటికే చేతిపనులని పేరు. కొన్ని కళలుప్రత్యేకంగా లలితకళలు అని వ్యవహరింపబడుచున్నా. వీటికి ఉపయోగాలు అను ప్రయోజనం ఇంచుమించుగా లేదని చెప్పవచ్చును.

మహత్తరమైన ఆనందాన్ని కలిగించటమే వీటి ఏకైక ప్రయోజనం. శిల్పం, చిత్రలేఖనం, నాట్యం, గానం, కవిత్వం. ఈ ఐదు లలితకళలు. ఇతర కళలవలన కలుగు ఆనందంకంటే దీనివల్ల కలుగు ఆనందం కోటిగుణాలు గొప్పది. మానవుడు సర్వాన్ని మరిచి తన్మయత్వాన్ని పొందునట్లు చేసే శకిలాలితకళకు కలదు. కన్ను, చెవి,

నాలుక, ముక్కు, చర్మం అని మానవునకు ఐదు జ్ఞానేంద్రియాలు కలవు కదా ! వీటిలో నేత్రం, శ్రోత్రం ప్రశస్తములైన ఇంద్రియాలు. నేత్రశ్రోత్రాలు లేని చిర మానవునకు ఇతరేంద్రియాలు ఉన్నా లేనట్లే. లలితకళలుగా పైన పేర్కొనబడిన శిల్పగానాదులను గ్రహించు ఇంద్రియాలు రెండే. నేత్రాలతో రూపాన్ని, శ్రోత్రాలతో శబ్దాన్ని చూస్తాం, వింటాం. సుందరమైన రూపం, సుందరమైన శబ్దం చిత్తానికి ఆనందం కలిగించును.

**ప్రశ్నలు :**

(i) కళ అంటే ఏమిటి ?

(A) ఆనందం (B) సౌందర్యం

(C) కల (D) ప్రకృతి

(ii) చదరంగం అనేది ఒక

(A) ఆట (B) పాట

(C) పని (D) ముగ్గు

(iii) చతుష్షష్టి కళలు ఎన్ని ?

(A) 5 (B) 46

(C) 64 (D) 4

(iv) శ్రోత్రం యొక్క ప్రయోజనం

(A) వినడం

(B) తినడం

(C) చూడడం

(D) తాకడం

(v) మానవుడికి గల జ్ఞానేంద్రియాల సంఖ్య ?

(A) 4 (B) 3

(C) 2 (D) 5

**లేదా (OR)**

(B) కాకతీయుల కాలంలో తెలుగు ప్రాంతమంతా ఏకఛత్రాధిపత్యం కిందకి వచ్చింది. ఈ కాలంలో తెలుగు ప్రాంతంలో ప్రధాన మతం పాశుపతశైవం. గోళకీ మఠానికి చెందిన పాశుపత శివాచార్యులు గుంటూరు, కర్నూలు. కడప మండలాల్లోనే గాక ఇంకా అనేక స్థలాల్లో శైవ పీఠాలు స్థాపించారు. మందడంలోని గోళకీ మఠంలో ప్రసూతి ఆరోగ్యశాల కూడా ఉండేదని శాసనాల వల్ల తెలుస్తోంది. కాకతీయులు శిల్పాన్నే కాకుండా వాస్తుశిల్పాన్ని కూడా పోషించారు. నాట్యకళ కూడా ఆ కాలంలో వర్ధిల్లింది. గణపతి దేవుని సేనాని అయిన జాయపుడు సంగీత నాట్యశాస్త్రాల గురించి రెండు గొప్ప గ్రంథాలు రాశాడు. అయితే ఇప్పుడు వాటిలో నృత్తరత్నావళి మాత్రమే లభిస్తుంది. శ్రీశైలంలో అరవై నాట్యకూటాలు ఉండేవని చెప్పుకొనేవారు. ఆ కాలంలో సంస్కృత ఆంధ్రభాషలు సమానంగా వర్ధిల్లాయి. ఉభయభాషల్లోనూ శాసనాలు వేయించారు. వీళ్ల కాలంలో మహాతటాకాలు నిర్మించడంవల్ల పాడిపంటలతో తులతూగుతూ దేశం సుభిక్షంగా విరాజిల్లింది. గణపతిదేవుడు తక్కిన మహాకవుల కృషివల్ల తెలుగు ప్రజలలో సమైక్యతా భావానికి ఆ కాలంలోనే స్థిరమైన పునాదులు ఏర్పడ్డాయి. కాకతీయ సామ్రాజ్యం అంతరించనప్పటికీ ఆనాటి యుగ వైభవాన్ని తెలుగు భాషలో శైవ వాఙ్మయం గణనీయంగా ప్రస్తుతించింది. పండితారాధ్యుని శివతత్త్వసారం, పాల్కురికి సోమనాథుని

బసవపురాణం, పండితారాధ్య చరిత్ర, నన్నెచోడుని కుమారసంభవం, విద్యానాథుని ప్రతాపరుద్రీయం ఆనాటి సాంఘిక పరిస్థితులకు దర్పణం పట్టిన అత్యుత్తమ గ్రంథాలు. మారన విరచితమైన మార్కండేయ పురాణం కూడా కాకతీయ యుగం నాటిదే.

**ప్రశ్నలు :**

(i) కాకతీయుల యుగంలో ఏ మతం ప్రాముఖ్యం వహించింది ?

(A) వైష్ణవం (B) వీరశైవం

(C) బౌద్ధం (D) పాశుపతశైవం

(ii) మందడంలో ఏ మఠం ఉండేది ?

(A) శంకర మఠం (B) గోళకీ మఠం

(C) శృంగేరి మఠం (D) వ్యాస మఠం

(iii) విద్యానాథుడు రాసిన గ్రంథం ?

(A) బసవోదాహరణ

(B) పండితారాధ్య చరిత్ర

(C) ప్రతాపరుద్రీయం

(D) భారతం

(iv) కాకతీయులు శిల్పకళనే కాకుండా మరే కళను పోషించారు ?

(A) వాస్తుశిల్పం (B) నాట్యకళ

(C) చోరకళ (D) చిత్రకళ

(v) కాకతీయ సామ్రాజ్యం సుభిక్షంగా ఉండటానికి కారణం ఏమిటి ?

(A) దానాలు చేయడం

(B) ధర్మం ఆచరించడం

(C) మహాతటాకాలు నిర్మించడం

(D) కావ్యాలు రాయడం

## విభాగం బి (Section B) – 11 మార్కులు

**2.** కింది సూచించిన విధంగా పేరు, చిరునామాలలో విషయాన్ని వివరిస్తూలేఖ రాయండి : *1×6=6*

జనగాం జిల్లా, లింగాల ఘనపూర్ మండలం, నాగారం నివాసి రామయ్య, తాము చేపట్టిన "స్వచ్ఛ భారత్" కార్యక్రమ – సేవా విశేషాలను వివరిస్తూ "హనుమకొండ" జిల్లా ఐనవోలు మండలం కొండపర్తి గ్రామంలో నివసిస్తున్న తన మిత్రుడు వినయకుమార్‌కు రాసినట్లుగా ఒక లేఖ రాయండి.

**3.** కింది ప్రక్రియలలో ఒక దానికి 100 పదాలలో జవాబు రాయండి : *1×5=5*

(i) దినచర్య

నీ పేరు వనజ, ఉన్నత విద్యలనభ్యసించి ఉద్యోగాలకై ప్రాకులాడక, స్వచ్ఛందంగా కుటీర పరిశ్రమను పెట్టావు. అందు విజయాలను సాధించిన నీ మనోగతం ఎలా ఉందో దినచర్య రూపంలో రాయండి.

**లేదా (OR)**

(ii) వార్తా నివేదిక

నీ పేరు విజయ, నీవు సికింద్రాబాదులో శారదా నికేతన్ స్కూల్లో 10వ తరగతి చదువుచున్నావు. తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన వన మహోత్సవంలో భాగంగా మీ పాఠశాల యాజమాన్యం లక్ష మొక్కలను నాటే కార్యక్రమాన్ని తలపెట్టింది. ఆ సందర్భంగా ఈ కింది ఆధారాలతో ''ఆంధ్రజ్యోతి'' దినపత్రికకు నివేదికను తయారుచేయండి.

ఆధారాలు : శారదా నికేతన్ స్కూలు – వేదిక – లక్ష మొక్కలను నాటే కార్యక్రమం – తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి – గౌరవ అతిథులు – ఆవశ్యకత – లాభ నష్టాలు – విద్యార్థుల కర్తవ్యం.

## విభాగం సి (Section C) – 29 మార్కులు

**4.** సంధులకు చెందిన కింది ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి : *4×1=4*

(i) భయపడు – ఈ ఉదాహరణ ఏ సంధికి చెందింది

(A) రుగాగమ సంధి

(B) పడ్వాది సంధి

(C) పుంప్వాదేశ సంధి

(D) గసడదవాదేశ సంధి

(ii) తత్సమం అనగా ............................

(A) కేవలం తెలుగు పదాలు

(B) కేవలం సంస్కృత పదాలు

(C) సంస్కృత ప్రాకృత పదాలతో సమానమైనది

(D) తెలుగు సంస్కృతపదాలతో సమానమైనవి

(iii) విరసపు మాట – ఈ పదం ఏ సంధికి ఉదాహరణ ?

(A) రుగాగమ సంధి

(B) ద్విరుక్త టకార సంధి

(C) పుంప్వాదేశ సంధి

(D) త్రిక సంధి

(iv) త్రికములు అనగా ............................

(A) ఆ, ఈ, ఏ అను సర్వనామములు

(B) ఏ, ఓ, ఆర్ ల

(C) ఏ, ఐ, ఔ అను అక్షరాలు

(D) య, వ, ర లు

**5.** ఛందస్సుకు సంబంధించిన కింది ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి : *4×1=4*

(i) తల్లీ నీ ప్రతిభా విశేషములు భూతప్రేత హస్తమ్ములన్
ఈ పద్యపాదం ఏ ఛందస్సుకి చెందినది ?

(A) ఉత్పలమాల

(B) శార్దూలం

(C) మత్తేభం

(D) చంపకమాల

(ii) పై పద్యపాదంలో గల గణాలు

(A) మ, స, జ, స, త, త, గ

(B) న, జ, భ, జ, జ, జ, ర

(C) స, భ, ర, న, మ, య, వ

(D) భ, ర, న, భ, భ, ర, వ

(iii) ప్రాస - అనగా

(A) పద్యపాదంలో 10వ అక్షరం

(B) పద్యపాదంలో 2వ అక్షరం

(C) పద్యపాదంలో 1వ అక్షరం

(D) పద్యపాదంలో 13వ అక్షరం

(iv) చంపకమాల వృత్త పద్య పాదం నందు యతి స్థానం ఎన్నవ అక్షరం ?

(A) పదకొండవ అక్షరం

(B) పదమూడవ అక్షరం

(C) పదవ అక్షరం

(D) పదునాల్గవ అక్షరం

**6.** ఈ కింది సమాసాలకు చెందిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి : *4×1=4*

(i) ఉభయపదార్థ ప్రాధాన్యం గల సమాసం

(A) ద్విగు సమాసం

(B) ద్వంద్వ సమాసం

(C) బహువ్రీహి సమాసం

(D) రూపక సమాసం

(ii) కమలాక్షుడు – సమాసానికి విగ్రహ వాక్యం ?

(A) కమలాలు కలవాడు

(B) కమలమైన అక్షులు

(C) కమలముల వంటి కన్నులు కలవాడు

(D) కమలాలు అక్షులు

(iii) బహువ్రీహి సమాస లక్షణం

(A) పూర్వపదార్థ ప్రాధాన్యం గలది

(B) ఉభయ పదార్థ ప్రాధాన్యం గలది

(C) ఉత్తరపదార్థ ప్రాధాన్యం గలది

(D) అన్యపదార్థ ప్రాధాన్యం గలది

(iv) శక్తి యుక్తులు – ఏ సమాసం ?

(A) ద్విగు సమాసం

(B) బహువ్రీహి సమాసం

(C) రూపక సమాసం

(D) ద్వంద్వ సమాసం

**7.** ఈ కింది అలంకార ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి : *4×1=4*

(i) రుద్రమ చండీశ్వరిలా మహాదేవరాజుపై పోరాడింది, .............. ఇందలి అలంకారం ?

(A) ఉపమాలంకారం

(B) అతిశయోక్తి అలంకారం

(C) క్రమాలంకారం

(D) అర్థాంతరన్యాసాలంకారం

(ii) అతిశయోక్తి అలంకారానికి ఉదాహరణ

(A) వరదనీటితో ఆ నగరం సముద్రం వలె ఉన్నది

(B) అతడు సాక్షాత్తు శివుడే

(C) హిమాలయ పర్వత శిఖరాలు అంబరాన్ని ముద్దాడుచున్నాయి

(D) వర్ష దేవత చినుకు పూలను చల్లింది

(iii) అర్థాంతరన్యాసాలంకార లక్షణం ?

(A) ఉపమానోపమేయాలకు భేదం చెప్పుట

(B) ఉపమానోపమేయాలకు సాదృశ్యం చెప్పుట

(C) ఉన్నవిషయాన్ని ఎక్కువ చేసి చెప్పుట

(D) సామాన్యాన్ని విశేషం చేతగాని, విశేషాన్ని సామాన్యం చేతగాని సమర్థించి చెప్పుట

(iv) క్రమాలంకారానికి మరొకపేరు

(A) యధా క్రమాలంకారం

(B) అక్రమాలంకారం

(C) యధా సంఖ్యాలంకారం

(D) సంఖ్యాలంకారం

**8.** ఈ కింది వాటికి పర్యాయపదాలు గుర్తించి జవాబు పత్రంలో రాయండి : *2×1=2*

(i) ఆగ్రహం అన్ని అనర్థాలకు కారణం. క్రోధాన్ని జయించిన వాడే మనీషి.

(A) ఆగ్రహం, అనర్థం

(B) క్రోధం, కారణం

(C) క్రోధం, ఆగ్రహం

(D) మనీషి, అనర్థం

(ii) ప్రజలు జలం లభించే తావులలో నివసిస్తారు.
నీటి కొరతవలన జీవనం దుర్లభం

(A) జలం, జీవనం (B) తావు, కొరత

(C) ప్రజలు, జీవనం (D) జలం, నీరు

**9.** ఈ కింది జాతీయాలకు అర్థాన్ని గుర్తించి జవాబు పత్రంలో రాయండి : *2×1=2*

(i) 'శత్రువు' అనే అర్థంలో ఈ జాతీయాన్ని ప్రయోగిస్తారు

(A) తోక ముడుచుకోను (B) దాసోహం చేయు

(C) పక్కలో బల్లెం (D) కొరివితో తల గోక్కోను

(ii) 'ఆరునూరైనా' – ఈ జాతీయానికి అర్థం

(A) ఆశ్చర్యం (B) ఏది ఏమైనా

(C) అమానుషం (D) అయోమయ స్థితి

**10.** ఈ కింది సామెతలకు సరైన అర్థాన్ని గుర్తించి జవాబు పత్రంలో రాయండి : *2×1=2*

(i) తమలోపాలు తెలుసుకోకుండా ఇతరుల లోపాలు ఎంచే సందర్భంలో – ఈ సామెతను ప్రయోగిస్తారు.

(A) మంత్రాలకు చింతకాయలు రాలవు

(B) గురువింద గింజ తన కింద ఉన్న నలుపెరుగదు అన్నట్లు

(C) దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వడు

(D) తులసి వనంలో గంజాయి మొక్క

(ii) అందితే జుట్టు అందక పోతే కాళ్ళు. ఈ సామెతను ఏ సందర్భంలో వాడుతారు.

(A) ఇంట్లో దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న దరిద్రునికి బయట కూడా బాధల పరంపరలు తప్పలేదు

(B) ఒకరినొకరు పట్టించుకో పోవడం

(C) సమయానుకూలంగా ప్రవర్తించడం

(D) పైకి మంచివాని వలె ప్రవర్తించడం

11. ఈ కింది వాటిలో **(1) ఒక** ప్రక్రియను గుర్తించి జవాబు పత్రంలో రాయండి : *1×2=2*

(i) లక్ష్యసిద్ధి – పాఠం ఏ ప్రక్రియకు చెందింది ?

(A) వచన కవిత

(B) సంపాదకీయ వ్యాసం

(C) భాషా వ్యాసం

(D) చారిత్రక వ్యాసం

(ii) దానశీలము – పాఠ్యాంశం ఏ ప్రక్రియకు చెందినది.

(A) కావ్యం (B) మినీ కవిత

(C) శతకం (D) పురాణం

12. (A) కింది పరిచిత గద్యాంశాన్ని చదివి, దిగువనీయబడిన ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించి రాయండి : *5×1=5*

గోలకొండ పాదుషాలలో ఇబ్రహీం కుతుబుషా విద్యాప్రియుడు. ఈతని ఆస్థానములో కవులు, పండితులు హిందువులలో, మహమ్మదీయులలో ఉండిరి. విద్యాగోష్ఠిసదా సాగుచుండెను. పాదుషావారు పండితులను బాగుగా సన్మానించుచుండిరి. ఇబ్రహీం కుతుబ్‌షా చాలా కాలము విజయనగరమునందు రాజాదరణమున పెరిగిన వాడగుటచే ఆంధ్ర భాషా మాధుర్యమును గ్రోలినవాడు. ఆంధ్ర భాషయందు అభిమానము కలిగి, ఆంధ్ర కవులను సత్కరించుచుండెను. అద్దంకి గంగాధర కవి "తపతీ సంవరణోపాఖ్యాన" కావ్యమును రచించి ఈ పాదుషాకు అంకితమిచ్చి యున్నాడు. ఇబ్రాహీం పాదుషా మహబూబు నగరు జిల్లాలో నివసించుచుండిన

ఆసూరి మరింగంటి సింగరాచార్య మహాకవికి "మత్తగంధేభసితచత్రముత్తమాశ్వహాటకాంబర చతురంతయాన యగ్రహారములను ఇచ్చి సత్కరించినాడు.

సుల్తాన్ ఇబ్రాహీం పాదుషా సేనాని యగు అమీర్ ఖాన్ మొట్టమొదటి అచ్చ తెనుగు కబ్బమగు "యయాతి చరిత్ర"కు కృతి భర్తయయి ఆ కావ్యమును రచించిన పొన్నగంటి తెలగనార్యుని సత్కరించినాడు. ఏడవ పాదుషాయగు అబ్దుల్లా పాదుషా బ్రాహ్మణ భక్తి కలవాడు.

**ప్రశ్నలు :**

(i) అద్దంకి గంగాధర కవి రచించిన కావ్యమేది ?

(A) తపతీ సంవరణోపాఖ్యానం

(B) వసుచరిత్ర

(C) మనుచరిత్ర

(D) ఆముక్తమాల్యద

(ii) అద్దంకి గంగాధర కవి తాను రచించిన కావ్యాన్ని ఎవరికి అంకితమిచ్చాడు ?

(A) శ్రీకృష్ణదేవరాయలు (B) ఇబ్రహీం కుతుబ్ షా

(C) రాజరాజనరేంద్రునికి (D) మనుమసిద్ధికి

(iii) మొట్టమొదటి అచ్చతెనుగు కబ్బము

(A) మనుచరిత్రము

(B) వసుచరిత్రము

(C) కేయూరబాహుచరిత్ర

(D) యయాతి చరిత్ర

(iv) ఏ కవికి ఇబ్రాహీం పాదుషా "మత్తగంధేభసిత ఛత్ర ముత్తమాశ్వహాటకాంబర చతురంత యాన అగ్రహారాలనిచ్చి సత్కరించాడు ?

(A) మంచన

(B) తిక్కన

(C) నన్నయ భట్టు

(D) ఆసూరి మరింగంటి సింగరాచార్య

(v) సుల్తాన్ ఇబ్రహీం పాదుషా సేనాని ఎవరు ?

(A) ఇబ్రహీం కుతుబ్ షా

(B) అద్దంకి గంగాధర కవి

(C) అమీర్ ఖాన్

(D) అబ్దుల్లా పాదుషా

**లేదా (OR)**

(B) కింది పద్యం చదివి దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి :

'విప్రాయ ప్రకటవ్రతాయ భవతే విష్ణుస్వరూపాయ వే
ద ప్రామాణ్యవిదే త్రిపాదధరణీం దాస్యామి' యంచుం గ్రియా
క్షి ప్రుండై దనుజేశ్వరుండు వడుగుం జేసాఁచి పూజించి 'బ్ర
హ్మ ప్రీత'మ్మని ధారవోసే భువనం బాశ్చర్యముం బొందఁగన్.

**ప్రశ్నలు :**

(i) బలిచక్రవర్తి చేయి చాచి ఎవరిని పూజించాడు ?

(A) వామనుని (B) శుక్రాచార్యుని

(C) బ్రహ్మను (D) శివుణ్ని

(ii) బలిచక్రవర్తి, వామనునికి ఎన్ని అడుగుల నేలను దానం చేసెను ?

(A) మూడు కిలోమీటర్లు

(B) మూడడుగుల నేలను

(C) వందడుగుల నేలను

(D) అయిదు అడుగుల నేలను

(iii) 'బ్రహ్మ ప్రీతమ్మని ధారవోసె' - అంటే

(A) దాతకు ఇష్టమగు గాక

(B) పరమాత్మునకు ప్రీతి కలుగుగాక

(C) శివునకు మేలు కలుగు గాక

(D) భువనములకు హాయి కలుగు గాక

(iv) ఆశ్చర్యం – వికృతి పదం

(A) అచ్చెరువు

(B) ఆచెరువు

(C) విస్మయం

(D) అచ్చం

(v) పై పద్యం ఏ ఇద్దరి మధ్య సంభాషణను తెలియజేస్తుంది.

(A) వామనుడు, విష్ణువు

(B) బలిచక్రవర్తి, వామనుడు

(C) బలిచక్రవర్తి, విష్ణువు

(D) శుక్రాచార్యుడు, వామనుడు

## విభాగం డి (Section D) - 30 మార్కులు

**13.** కింది ప్రశ్నలలో ఏవేని **(2) రెండింటికి** సంగ్రహంగా సమాధానాలు రాయండి : *2×2=4*

(i) నగర గీతం పాఠ్యభాగ కవిని గురించి రాయండి ?

(ii) ఆడిన మాట ఎందుకు తప్పకూడదు ?

(iii) మీ దృష్టిలో అపూర్వ కీర్తిమంతు డంటే ఎట్లా ఉండాలి.

(iv) కోపం వల్ల కలిగే దుష్పరిణామాలను గురించి రాయండి.

**14.** కింది ప్రశ్నలలో ఏవేని **(2) రెండింటికి** సంగ్రహంగా సమాధానాలు రాయండి : *2×2=4*

(i) కప్పగంతుల లక్ష్మణ శాస్త్రిగారిని గురించి రాయండి ?

(ii) సంపాద కీయాలు పత్రికలలో ఎందుకు రాస్తారు ?

(iii) 'తెలంగాణము ఈ జిప్పవలె ప్రపంచపు అంగడి అనడానికి కారణాలు రాయండి'.

**15.** కింది ప్రశ్నలలో ఏదేని **(1) ఒకదానికి** విపులంగా సమాధానం రాయండి : *1×4=4*

(i) నేటి సమాజానికి దానగుణంగల వ్యక్తుల అవసరమేమిటి వివరించండి.

(ii) నగర జీవనంపై అలిశెట్టి ప్రభాకర్ అభిప్రాయాలను వివరించండి.

**16.** కింది ప్రశ్నలలో ఏదేని **(1) ఒకదానికి** విపులంగా సమాధానం రాయండి : *1×4=4*

(i) 'ఎవరిభాష వారికి వినసొంపు' పాఠం ద్వారా సామల సదాశివ గురించి మీకేమర్ధమయిందో రాయండి ?

(ii) గోలకొండ పాదుషాలు సాహిత్య పోషకులు అనడానికి ఉదాహరణాలు తెలుపండి ?

**17.** కింది పద్యాలలో ఏదేని ఒకదానికి అన్వయక్రమంతో ప్రతిపదార్థం రాయండి : *1×6=6*

(i) భవదీయార్చన సేయుచోఁబ్రథమ పుష్పంబెన్న సత్యంబు, రెం
డవ పుష్పంబు దయాగుణం, బతివిశిష్టం బేకనిష్ఠా సమో
త్సవ సంపత్తి తృతీయ పుష్పమది భాస్వద్భక్తి సంయుక్తి యో
గవిధానం బవి లేని పూజల మదింగైకోవు సర్వేశ్వరా !

(ii) ఆకంఠంబుక నిష్ఠమాధుకర భిక్షాన్నంబు భక్షింపఁగా
లేకున్నం గడు నంగలార్చెదవు మేలే ? లెస్స ! శాంతుండవే !
నీకంటెన్ మతిహీనులే కటకటా ! నీవార ముష్టింపచుల్
శాకాహారులుఁ గందభోజులు, శిలోంఛప్రక్రముల్ తాపసుల్ !

**18.** కింది ప్రశ్నలలో ఏవేని **(2) రెండింటికి** విపులంగా సమాధానాలు రాయండి : *2×4=8*

(i) సీతారాములు పంచవటిని చేరిన విధాన్ని వివరించండి.

(ii) రామ లక్ష్మణులు విశ్వామిత్ర యాగాన్ని రక్షించిన విధాన్ని తెలపండి.

(iii) త్రిజట ఎవరు ? ఆమెకు వచ్చిన స్వప్న వృత్తాంతాన్ని వివరించండి.

(iv) హనుమంతుడు సీత జాడను కనుగొనుటకై లంకకు చేరిన విధాన్ని వివరించండి.